


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 1 ఫిబ్రవరి 2026 పేజీలు 10


# మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యానికే పెద్దపీట

## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తమ పాలకవర్గ ఐదేళ్ల పాలనా కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతానికి అధిక ప్రాధాన్యతనిచ్చామనీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.శనివారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన జిహెచ్ఎంసి 10వ ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో మేయర్ బడ్జెట్ ప్రవేశ పెట్టే ముందు ప్రసంగించారు.మేయర్ గా 5 ఏండ్ల తన ప్రస్థానాన్ని గద్వాల్ విజయలక్ష్మి గుర్తు చేసుకున్నారు.మేయర్ గా పదవీ బాధ్యతల స్వీకరణలో సహకరించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ లు, కమిషనర్ ఆర్ వి కర్ణన్, పూర్వ కమిషనర్ లకు, మేయర్ గా అవకాశం ఇచ్చిన నగర ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.మేయర్ పదవీకాలం తోపాటు మా కార్పొరేటర్లు పదవీకాల ప్రస్థానం వచ్చే నెల ఫిబ్రవరి 10వ తేదీతో ముగియనుందన్నారు. గత ఐదు ఏండ్ల పాలకవర్గ పాలన కాలం విజయవంతంగా పూర్తయ్యింది అంటే దానికి కౌన్సిల్ సభ్యులుగా మీరు ఇచ్చిన మార్గదర్శనం, సూచనలు, విమర్శలు కూడా నాకు బలాన్నిచ్చాయి. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కార్పొరేటర్లు ,

మిగతా 2లో



# కేసీఆర్ తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడు

## కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తోంది

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సమ్మక్క--సారక్క జాతరకు ఇద్దరు మంత్రులు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఆహ్వానం ఇచ్చిన సందర్భంలోనే కేసీఆర్‌పై సిట్ విచారణ చేపడితే అందులో తప్పేముందని ప్రశ్నించారు. అధికారులు నోటీసులను గోడకు అంటించి వెళ్లిపోవడం ద్వారా ఒక మాజీ ముఖ్యమంత్రిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎవరైనా మాట్లాడితే వారిపై కాంగ్రెస్ పార్టీ కేసులు నమోదు చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలనను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వారికి తప్పకుండా గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన సమాధానం ఇస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.

# విధులపై అధికారులకు డీసీపీ రితిరాజ్ అవగాహన

● పోలీస్ స్టేషన్‌లో అమలవుతున్న విధులపై...మాదాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ప్రొబేషనరీ అధికారులు





మాదాపూర్,మేజర్ న్యూస్ : పోలీస్ స్టేషన్‌లో అమలవు తున్న విధులపై ప్రొబేషన్‌రీ ఐపీఎస్ అధికారులు శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్ ఫీల్డ్-లెవల్ పనితీరును పరిశీలించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ నుండి షగున్ కుమార్,పి.అశ్విన్,విశ్వ వర్ధన్, మరియం లిపీషా ఈ అవగహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ పోలీస్ స్టేషన్‌లో అమలవుతున్న పోలీస్ విధులపై అధికారులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, దర్యాప్తు విధానాలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ పరిపాలన, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి అంశాలపై వివరించారు.

# ప్రజా విప్లవం గద్దర్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 31: తెలుగు నేలపై ఒక సాంస్కృతిక విప్లవం ప్రజా యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ అని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. భాషా సంస్కృతిక శాఖ, గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ 78వ జయంతి ఉత్సవాలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి , ప్రొఫెసర్ ఖాసీం,

మిగతా 2లో

# అరోరా స్నాతకోత్సవం



ఆరోరా విశ్వవిద్యాలయం ఆర్టీసీ కళా భవన్ (బాగ్ లింగంపల్లి)లో ఘనంగా నిర్వహించారు. వీసీ దాక్టర్ రమేష్ బాబు నిమ్మటూరి దాక్టర్ ఎవ్ వీ రమణా రావు ( డైరెక్టెట్ -ఎన్ ఐ టి /రాయపూర్) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ప్రొఫెసర్ వై ఎల్ శ్రీనివాస్( వీసీ- సమ్మక్క సారక్క యూనివర్సిటీ ) ప్రొఫెసర్ భిద్యాధర్.ఎస్( ఎన్ ఐ టీ / వరంగల్) రాధా ప్రమోద్ దాస్( ఆద్యాత్మిక వేత్త ప్రవచన కర్త) ఆరోరా గ్రూప్ చైర్మన్ అనుదీప్ నిమ్మటూరి డాక్టర్ శ్రీలత చిపురే( వీసీ) రిజిస్ట్రారు చంద్ర శేఖర్.కే...అతిధులుగా పాల్గొన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో బంగారు పతకాలు బహుకరించారు.టాప్ 5 ర్యాంక్స్ సాధించినవారికి ఎక్సలెన్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# క్యాలెండర్ ఆవిష్కరణ



యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ - క్యాలెండర్ ఆవిష్కరించారు.గూడూరి స్వామిరెడ్డి( కరీం నగర్) సునీత (హుజూరాబాద్) మురళీదర్ దేశ్ పాండే జంగయ్య ( మహబూబ్ నగర్)- ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.: **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**



రామకృష్ణ నగర్ లో శిధిలావస్థలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ను తొలగించి రూపాయలు 11 లక్షల వ్యాయాయంతో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని జిహెచ్ఎంసి డి ఈ చైతన్య, ఏ ఈ భరత్, వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ గారితో కలిసి పరిశీలించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి . కార్యక్రమంలో బస్తీ వాసులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.**జూబ్లీహిల్స్‌మేజర్ న్యూస్** :

## ఎన్నికలవేళ పరిమితికి మించి మద్యం అమ్మకుండా చూడండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మద్యపాన లైసెన్స్ దారులు పరిమితికి మించి మద్యం విక్రయాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆర్టిఐ మానవ హక్కుల కార్యకర్తల బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలాగే ఎన్నికల రోజున షాపింగ్ మాల్స్, సినిమా హాళ్ళు, బార్లు, తదితర వినోద కేంద్రాలను మూసేయాలని కోరింది. ఈ మేరకు శనివారం ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఎన్నికల సంఘం కార్యాలయంలో, సంఘం అధ్యక్షురాలు దారా మౌనిక, వైస్ ప్రెసిడెంట్ విస్లావత్ చందర్ , కంచరాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ లతో కూడిన సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం దారా మౌనిక మీడియాతో మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వల్ల ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి నర్సింహ రెడ్డి, రాష్ట్ర అవేర్నెస్ ప్రోగ్రాం ఇన్చార్జి సాయి ప్రసాద్,
కోశాధికారి సాయి వెంకట్ తదితరులు ఉన్నారు.

# సమ్మక్క-సారలమ్మలను దర్శించిన పీఏసీ చైర్మన్ ఆరెకెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆస్బెస్టాస్ కమాన్ సమీపంలోని పాపిరెడ్డి నగర్‌లో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క--సారలమ్మలను పీఏసీ చైర్మన్, శాసనసభ్యులు ఆరెకేపూడి గాంధీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక 248 వెంకటేశ్వర్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం గాంధీ మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సమ్మక్క--సారలమ్మలను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంధం రాములు, చిరుమర్తి రాజు, చర్ల రామకృష్ణారెడ్డి, మహేష్ గౌడ్, అక్కిరెడ్డి, బాల నర్సయ్య, శ్రీకాంత్ గంగుల రాజిరెడ్డి, వావిల్ల బుగ్గయ్య, బాలు యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, కిషోర్, కిరణ్, రాజేష్, సుధాకర్, టీవీ పద్మ, శోభ రెడ్డి, పద్మ, వెంకటలక్ష్మి, లత, కవిత, రజిని, ప్రకాష్, వెంకటేష్ మేస్త్రీ, ప్రభాకర్‌తో పాటు ఇతర కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య రోబోతో కొత్త శకానికి నాంది పలికిన శ్రీ మంజు హాస్పిటల్




హిమాయత్‌నగర్ : నగరంలోని తమ మొట్ట మొదటి అధునాతన వైద్య రోబోను ప్రారంభించడంతో శ్రీమంజు హాస్పిటల్స్ వైద్యంలో భవిష్యత్తులోకి ఒక ప్రధాన అడుగు వేసిందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఆసుపత్రిలో రోగి సంరక్షణ, శస్త్రచికిత్స శ్రేష్ఠతలో కొత్త శకానికి నాంది పలికిన ఒక మార్గదర్శకమైన చర్య, కే.పీ.హెచ్.బీ విశ్వసనీయమైన మల్టీస్పెషాలిటీ హెల్త్ కేర్ ప్రొవైడర్ గా స్థిరపడిన ఈ ఆసుపత్రి, తాను సేవలు అందిస్తున్న సమాజానికి మరింత ఖచ్చితమైన, కనిష్టంగా ఇన్వాసివ్ చికిత్సలను అందించడానికి ఇప్పుడు తన సాంకేతిక సామర్థ్యాలను మెరుగు పరుచుకుంటోందని అన్నారు. ఈ అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థ సంక్లిష్టమైన క్లినికల్ ప్రక్రియలకు అధిక, ఖచ్చితమైన ఆటోమేషన్, మెరుగైన శస్త్రచికిత్స పనితీరును తెస్తుందని అన్నారు. అత్యంత నైపుణ్యం కలిగిన సర్జన్లకు సహాయం చేయడానికి రూపొందించబడిన ఈ రోబో, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచగల, కోలుకునే సమయాన్ని తగ్గించగల, క్లిష్టమైన చికిత్సలు పొందుతున్న రోగులకు సురక్షితమైన ఫలితాలను అందించగల అత్యాధునిక సాంకేతికతను అనుసంధానిస్తుందని అన్నారు. శస్త్రచికిత్సలో రోబోటిక్ సహాయం చిన్న కోతలు, తగ్గిన నొప్పి, వేగవంతమైన వైద్యం ప్రారంభం నుండి ముగింపు వరకు రోగి అనుభవాన్ని పునర్నిర్మించడానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

### రాకపోకల దారి కోసం కాలనీవాసుల పోరాటం

**భరత్ నగర్ నుంచి మెట్రో పిల్లర్ 901 వరకు పాదయాత్రకు పిలుపు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న భరత్ నగర్ కాలనీతో పాటు మహేశ్వరి నగర్, శక్తి నగర్, జేపీ నగర్, ఎస్‌పీ నగర్ కాలనీ వాసులు తీవ్ర రాకపోకల సమస్యతో సతమతమవుతున్నారు. కాలనీలకు వెళ్లేందుకు, రావేందుకు సరైన మార్గం లేకపోవడంతో రోజువారీ జీవితం ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర మెట్రో రైలు పిల్లర్ నెంబర్ 901 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. కాలనీల చుట్టూ మెట్రో పనులు, రోడ్డు మార్పులు కారణంగా ప్రధాన దారులు మూసుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలు చేసే యువత, అత్యవసర సేవల కోసం వెళ్లే రోగులు సైతం నానా ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర సందర్భంగా ట్రాఫిక్ పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ జోనల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోరనున్నట్లు చెప్పారు. ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమమని, సమస్య పరిష్కారమే ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని కాలనీల వాసులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT MALKAJGIRI**
IN
O.S. NO 925 OF 2026
Between:
PENTAM SHAILENDER AND OTHERS ...Plaintiff
And
1. The Tahsildar, Alwal mandal
2. All Concerned ...Defendants
To,
All concerned,
Please take notice for the all concerned, the above suit is filed by Pentam shailender and other for declaration of legal heir of Sri Late. Pentam Laxmaiah @ Pentam Laxman and Late Rajamma, in respect of the suit scheduled property. If anybody has any objections or claims may please appear before the Hon'ble Court as the matter is posted to 06-02-2026, on the said date at 10:30 AM either by person or by counsel. If failed to appear on the above said date the matter will be decided in your absence in accordance of law.
SCHEDULE OF PROPERTY
All that the part and parcel of the open plot Nos. 1 & 2 part, in Sy.No. 98/part area 200 Sq.yards or 167 Sq.mtrs, situated at Ashok Nagar Boduppal village & Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgiri District. under Ward No.4, Block No.9, of L.B. Nagar Municipality, and bounded by:North: Neighbours Land South: 25' Wide Road, East: Plot No.2/Part West :Plot No.1/Part
//BY THE ORDER OF THE COURT//
**GADE PAWAN KUMAR,** Advocate
Contact: 9866266266

**IN THE COURT OF THE 21st JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURT:: AT HYDERABAD**
O.S.No. 5373 of 2025
Between:
Manne Shanti and others ... Plaintiffs
AND
The Tahsildar Shaikpet and all concerned ... Defendants
To
TO ALL CONCERNED
Take notice that the above mentioned Plaintiffs filed O.S.. for declaration of legal status in their favour. If any one has got any objection or claims against grant of relief by the Hon'ble Court, they may appear before the Hon'ble Court along with proof, on 03.02.2026 at 10.30 am and if no objections are received, the court will proceed to determine the matter on merits.
(BY ORDER OF THE COURT)
**G.VASANTHA RAYUDU,**
Advocate
Flat NO. 16, Surya Complex, Durganagar Colony, Panjagutta, Hyderabad - 82.
Counsel for the Plaintiff

**IN THE COURT OF HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE AT: MALKAJGIRI**
O.S No.1046 of 2025
Between:
Mrs.Poornima Srinivas Utharavalli and others ...Plaintiffs
and
1. Mandal Revenue Officer, Alwal Mandal, Alwal.
2. All Concerned ...Defendants
To,
All Concerned - Defendant No.2
NOTICE
Take notice that the above suit is filed by the Plaintiffs to declare her as the legal heir of Late.Srinivas Utharavalli and the case is posted to 02.03.2026 for your appearance before the Hon'ble II Junior Civil Judge, Malkajgiri.
You are therefore advised to appear before the said Hon'ble II Junior Civil Judge, Malkajgiri on 02.03.2026 at 10.30 A.M, either in person or through Advocate and file your objections, failing which the said matter will be decided exparte.
(BY ORDER OF COURT)
**MR.K.M.RAJESH, SUJIT SASIDHARAN, SUNIEL K.NAMBIAR, DAVID ROBERTSON & K.BHAVANI**
Advocates
1-17-17/45, Olive Homes, Dr. A.S. Rao Nagar, ECIL Post, Secunderabad - 500062
Cell: 9849035680.

# ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్పార్క్ వెస్ట్ (2025- 2026)

## విశేషంగా ఆకట్టుకున్న విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ఆకాష్ తెలిపారు. వనస్థలిపురం ఆటో సాయి నగర కాలనీలోని ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం స్పార్క్ వెస్ట్ 2025 - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పాఠశాల చైర్మన్ డాక్టర్ అల్లబ్ ఆకాష్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఎంచుకున్న రంగంలో విశేష ప్రతిభను కనబరచాలన్నారు. విద్యతో పాటు సాంకేతిక సృజనాత్మక అంశాలను క్రోడీకరించుకొని తమలో దాగున్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా తమ పాఠశాలలో విధ్యార్థులకు నూతన టెక్నాలజీతో కూడుకున్న విద్యను అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి వెస్ట్ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ ప్రతిభను చాటి చెప్పడం అభినందనీయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఏఐ రోబోటిక్స్, తెలుగు బాష యొక్క గొప్పదనం, మన ఆచార సంప్రదాయాలు, ఆధ్యాత్మికతను చాటి చెప్పే దేవాలయాలు, నూతన టెక్నాలజీని అవలంబించుకోవడానికి కావాల్సిన సైన్స్ విభాగం, మన జీవన విధానం పై



గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం తదితర అంశాలపై రూపొందించిన పలు నమూనాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాంబశివరావు, కమల్, స్రవంతి, ప్రిన్సిపాల్ జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శనిమందిర్‌లో ప్రసాదం పంపిణీ చేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశని త్రయోదశిని పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో మునగనూరులోని శని మందిర్‌లో ప్రసాదాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మందిరంలో ప్రసాదం పంపిణీ చేసినట్లు సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, సభ్యులు సిద్దార్థ్ పాల్చమ్, సునీల్ దారాడే, సురేష్ దావాలే, సంజయ్ ధన్నావత్, డి. సునిల్ లు పాల్గొని మందిరంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పాకా సతీష్, దివ్య అగర్వాల్, పాకా అరుణ స్వామికి అభిషేకం చేశారు.

# మైసౌత్‌దివా 9వ ఎడిషన్ 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సినీ తరాలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; దక్షిణ భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్, లైఫ్‌స్టైల్ ప్లాట్‌ఫామ్ మైసౌత్‌దివా తన ఎంతో ప్రతిష్టాత్మకమైన 9వ ఎడిషన్ 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించింది. మీడియా9 ఢ భారతి సిమెంట్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జూబ్లీహిల్స్ ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రత్యేక క్యాలెండర్‌లో దక్షిణాది సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటీమణులు లిశ్రియా శరణ్, అనన్య నాగళ్ల, రియా సచ్ దేవా, ఉల్క గుప్తా, పాలక్ అగర్వాల్, మనస్వి మంగై, చాంద్నీ కటారియా, సాక్షి మ్హాడోల్కర్, సిమ్రత్ కౌర్, గెహ్నా సిప్పీ, రియా సుమన్, ఐశ్వర్య సాల్వి తదితరులను 12 నెలలు 12 మంది నటీమణులను ప్రచురించారు. స్టైల్, గ్రేస్, ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అద్దం పడుతూ రూపొందిన ఈ క్యాలెండర్ ప్రతి నెల ఒక ప్రత్యేక థీమ్‌తో మహిళా శక్తి, ఆత్మవిశ్వాసం మరియు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో



టాలీవుడ్ నటీమణులు మరియు మోడల్స్ గెహ్నా సిప్పీ, రియా సచ్ దేవా, ఐశ్వర్య సాల్వి, ఉల్క గుప్తా, భారతి సిమెంట్స్ డీఎం రవీంద్ర రెడ్డి, సినీ నిర్మాతలు రమేష్ పుప్పాల, శ్యాంసుందర్ నేతి, మీడియా9 డైరెక్టర్ మనోజ్ కుమార్‌లి తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా మైసౌత్‌దివా డైరెక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ప్రతిభ, అందం, ఆత్మబలం వంటి విలువలను సెలబ్రేట్ చేసే మా దృష్టిని ప్రతిబింబిస్తుంది. యువతులను ప్రేరేపిస్తూ, మీడియాలో సానుకూల ప్రతిబింబాన్ని తీసుకురావడమే మా లక్ష్యం. ప్రతి నెల ఒక ప్రత్యేక భావనతో మహిళా శక్తిని ప్రతినిధ్యం వహిస్తుంది" అని తెలిపారు.

# మైత్రినగర్, సాయిబాబా నగర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శనివారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని మైత్రినగర్, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్ల నిర్మాణానికి మొత్తం రూ.80 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కాలనీలో మెరుగైన రహదారులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు రాకపోకల ఇబ్బందులు తొలగి, వర్షాకాలంలో సమస్యలు తగ్గుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బోయిన్ చెరువులో గుర్రపు డెక్క తొలగించాలి

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌కు వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ బోయిన్ చెరువులో విస్తారంగా పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమల సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో స్థానికులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. గుర్రపు డెక్క పెరుగుదలతో చెరువు చుట్టుపక్కల కాలనీల్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన బండి రమేష్ , సంబంధిత అధికారులతో మాట్లాడి ఫాగింగ్ చర్యలతో పాటు చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించేలా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ముస్తఫాలీ, షహేన్షా, సలీం, సాబీర్, అస్లాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. కాలనీలోని పలు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిలుస్తుందని దీని వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీ వాసులు కార్పోరేటర్‌కు తెలిపారు. సంబందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# గంగం శివశంకర్‌కు జ్ఞాపికను అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃషెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, పతంజలి యోగా సాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగం శివశంకర్‌కు కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ జ్ఞాపికను అందజేశారు. శనివారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన 2026 నూతన సంవత్సరం ఉత్తమ డైరీ ఆవిష్కరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గంగం శివశంకర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు గంగం శివశంకర్ చేస్తున్న కృషిని, యోగా సాధన సమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు అభినందించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డి. సుదర్శన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

## గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం



కొంపల్లి మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీల్లో చేపడుతున్న పనులన్నిటిని వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం అధికారులను ఆదేశించారు. శనివారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.300 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న దాదాపు 4,000 డబుల్ బెడ్ రూం ఇండ్ల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు. బౌరంపేట, గాగిల్లాపూర్, దుండిగల్ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలను విస్తృతంగా సందర్శించారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాలలు, పార్కులు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో నివసించేలా సమగ్ర ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. బహుళ అంతస్తులుగా నిర్మిస్తున్న బ్లాకులను ఒక్కో ప్రాజెక్టుగా పరిగణించి ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. మొదట బౌరంపేటలో వివిధ దశల్లో ఉన్న 15 బ్లాకుల్లోని 1,620 ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ పనులను తక్షణమే పూర్తి చేయాలని, కాలనీలో నిర్మిస్తున్న షాపులు తగిన విస్తీర్ణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పనులు పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు చేపడతామని తెలిపారు. అనంతరం గాగిల్లాపూర్‌లోని రెండు ప్రాజెక్టులను సందర్శించి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పునరావాసం కింద ఇళ్లు కేటాయించాల్సిన వారికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కాలనీకి సంబంధించిన అప్రోచ్ రోడ్ సరిగా లేనందున తక్షణమే పనులు చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదనంతరం దుండిగల్‌లో నిర్మాణంలో ఉన్న 864 ఇండ్ల పురోగతిని సమీక్షించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు లేదా మౌలిక సదుపాయాల కల్పనలో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ప్రత్యేక కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు ఎం. చైతన్య కుమార్, పి. బలరాం, జి. విజయకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి ప్రాజెక్టు డైరెక్టర్ రమణమూర్తి, జిహెచ్ఎంసి అధికారి పి.వి. రవీందర్, స్థానిక తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ భూముల ఆక్రమణల నివారణకు చర్యలు :** నగరంలోని కీలక ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు చెందిన భూములన్నింటికి ప్రహరీ గోడలు నిర్మించి అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని



గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం అధికారులను ఆదేశించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజులరామారం, బౌరంపేట ప్రాంతాల్లో రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డుకు చెందిన అపార్ట్మెంట్ టవర్లు, ఓపెన్ ప్లాట్లు తదితర భూములను ఆయన పరిశీలించారు. ఈ రెండు సంస్థలకు కలిపి సుమారు 40 ఎకరాలకు పైగా ఖాళీ భూములు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ భూములన్నింటికీ ప్రహరీ గోడలు నిర్మించి, సెక్యూరిటీ గార్డులను నియమించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. బాచుపల్లి ప్రాంతంలో రాజీవ్ స్వగృహ భూముల్లో జరిగిన ఆక్రమణలను ఇటీవల హైడ్రా సిబ్బంది తొలగించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇకపై ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ అధికారులకు సూచించారు.

# జోనల్ కమిషనర్‌ను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

### రూ.10 కోట్ల అభివృద్ధి పనులపై సుదీర్ఘ చర్చ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ మూసాపేట్‌లోని జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ ఆమోదం తెలిపినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ నిధులతో పలు డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను బండి రమేష్ జోనల్ కమిషనర్‌కు వివరించారు. జోనల్ కార్యాలయం నుంచి మూసాపేట చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పనుల కారణంగా ఇల్లు లేదా స్థలాలు కోల్పోయే వారికి జీహెచ్ఎంసీ నుంచి నష్టపరిహారం త్వరలోనే అందజేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా భరత్‌నగర్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, ఆంజనేయ నగర్, గోపాల్ నగర్ సిక్స్ ఫేజ్ పార్కుల అభివృద్ధి పనులు కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు బండి రమేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం తహసీల్దార్ బైరెడ్డి రాజేష్



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులు ఎంతటివారైనా సరే ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని కాప్ర మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. కాప్ర మండలం జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను జెసిభి యంత్రంతో శనివారం రెవెన్యూ అధికారులు నెలమట్టం చేశారు. సర్వే నంబర్ 205, 364, 497, 695,807, అంబేద్కర్‌నగర్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద,మోహన్‌రావు కాలనిలలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన బెస్మెట్లు, గదులను కూల్చివేసినట్లు గిర్ధవార్ రమేష్ తెలిపారు. ఈసందర్భంగా తాహసిల్దార్ రాజేష్ మాట్లాడుతూ. ..ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని ఎన్ని సార్లు చెప్పిన వినడంలేదన్నారు. పేదప్రజలు ప్రభుత్వ స్థలాలను కొని మోస పోవద్దని, దళారుల మాట నమ్మవద్దని సూచించారు. ఎవరైన డబ్బులు అడిగినట్లైతే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. నిర్మాణాలను చేయిస్తామని అధికారుల పేరు చెప్పి పేదల నుంచి డబ్బులు వసులు చేస్తున్న దళారులు చిట్టా తయారు చేస్తున్నామని, వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.



# నక్క రమేష్ భాయ్‌కి ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): 80 వసంతాలు పూర్తి చేసుకుని 81 వసంతంలోకి అడిగిడు తున్న నక్క రమేష్ గారిని అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల ఆంజనేయులు పద్మ పాండురంగం మరియు పయ్యావుల సత్తయ్య గార్ల చేతుల మీదుగా తన యొక్క పుట్టినరోజును రమేష్ గారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానం చేశారు అనంతరం ఆలైబలై తీసుకొని మిఠాయిలు పంచుకుంటూ మధుర జ్ఞాపకాలని చర్చించుకుంటూ అందులో తన ఆరోగ్యం గురించి తీసుకుంటున్నటువంటి జాగ్రత్తలు మరియు తన ధర్మపత్ని చేస్తున్నటువంటి సేవలు మరియు ఒక సందర్భంలో తాను అనారోగ్య పాలైనప్పుడు తన భార్య సేవలు వల్ల ఈరోజు నేను ఇంత హ్యాపీగా మీ అందరి ముందు ఉన్నానని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఆరోగ్య రహస్యం తన భార్యని కొనియాడారు. తన పుట్టినరోజును గుర్తించుకొని వచ్చి ఈ కార్యక్రమాన్ని జరిపినందుకు మిత్రులందరికీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పుల బాలకృష్ణ , దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ, గంగాధర్, దేవేందర్, పూజారి సోమయ్య, దేవరుప్పుల కుమార్, కనకటి మల్లేష్ గౌడ్, తందు అంజయ్య గౌడ్, దేవేందర్, పయ్యావుల సత్తయ్య, ,దయాకర్ చింతల రమేష్ గౌడ్ ప్రభాకర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అండర్--19 మహిళల క్రికెట్ జట్టుకు వేముల జనిక్ష ఎంపిక



కొంపల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ సెక్రటరీగా, జీడిమెట్ల మాజీ జనరల్ సెక్రటరీగా సేవలందించిన వేముల రమేష్ కూతురు వేముల జనిక్ష తెలంగాణ రాష్ట్ర మహిళల అండర్--19 క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల కఠిన సాధన, అంకితభావం, క్రమశిక్షణ ఫలితంగానే ఈ గొప్ప విజయాన్ని ఆమె సాధించిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ తరఫున శనివారం వేముల జనిక్షకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, హరి తదితరులు పాల్గొని వేముల జనిక్షకు శుభాకాంక్షలు తెలిపారు.




మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ శనివారం తన పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# రిటైర్డ్ జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి స్మారక అవార్డు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సేనాని, సిపిఐ అగ్రనేత రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ ఆవార్డును 2025 సంవత్సరానికి గానూ దేశంలో అనేక చారిత్రాత్మక తీర్పులను వెల్లువరించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ చాడ వెంకట రెడ్డి, ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాప రెడ్డి ప్రకటించారు. అవార్డు ప్రదానోత్సవం ఫిబ్రవరి 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యాలయం రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి అవార్డును ప్రదానం చేస్తారని వారు వివరించారు. ఈ సందర్భంగా "భారత రాజ్యాంగం- భావప్రకటన స్వేచ్ఛ" అనే అంశంపై స్మారకోపన్యాసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి చేస్తారని తెలిపారు. సిపిఐ రాష్ట్రకార్యాలయం మఖ్దూంభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు అవార్డుకు సంబంధించిన వివరాలను ప్రకటించారు. ఆర్థిక రంగ నిపుణులు బందోపాధ్యాయ, సిహెచ్.హనుమంతరావు, కేంద్ర మాజీ హోంశాఖ మంత్రి ఇంద్రజిత్ గుప్తా, కేంద్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రా, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శులు ఎ.బి.బర్ధన్, సురవరం సుధాకర్‌రెడ్డి, ప్రముఖ దర్శకులు శ్యామ్ బెనగల్ లాంటి ప్రముఖులకు రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డును ప్రదానం చేశామని చెప్పారు. ఆ తర్వాత జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమం, కరోనా సమయంలో ఈ అవార్డులను ఇవ్వలేకపోయామని, తిరిగి 2026లో ఈ అవార్డును పునరుద్ధరించామని చెప్పారు.

# సివిల్ సప్లై అధికారులకు టీజీవో డైరీలు, క్యాలెండర్ల అందజేత

- ఉద్యోగుల సంక్షేమం, సమన్వయమే లక్ష్యం
- టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ కార్యాలయంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్ ముఖ్య అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఎం. రాజి రెడ్డి కి, అలాగే టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్ కి టీజీవో 2026 నూతన క్యాలెండర్లు, డైరీలను అందజేశారు. వారితో పాటు జిల్లా సివిల్ సప్లై అధికారి కె. శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి పి. పేరయ్య, ట్రైనింగ్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీమతి జి. తనూజ తదితరులకు డైరీలను అందజేసి శు**భాకాంక్షలు తెలిపారు.సమావేశంలోని ముఖ్యాంశాలు:** ఠి ఉద్యోగుల సమస్యలపై చర్చ: జిల్లా స్థాయిలో గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఠి సివిల్ సప్లై విభాగానికి మరియు టీఎన్జీవో యూనియన్‌కు మధ్య ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేయాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఠి హైదరాబాద్ జిల్లాలో టీజీవో సేవలను మరింత విస్తృతం చేసేందుకు, అధికారుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను కృష్ణ యాదవ్ వివరించారు. దీనిపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మరియు ఇతర గెజిటెడ్ అధికారులు పాల్గొని, ఉద్యోగ వర్గాల ప్రయోజనాల కోసం ఐక్యంగా పనిచేస్తామని పునరుద్ఘాటించారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అభి వృద్ధి పనులకు నిధులు కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. శనివారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్, ఎంపీ ఈటల రాజేందర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి వినాయక్ నగర్ డివిజన్ లో నెలకున్న పలు సమస్యలు, చేపట్టాల్సిన వివిధ అభి వృద్ధి పనులపై చర్చించారు. అనంతరం ఆమె, గ్రేటర్ కమిషనర్ కర్ణన్ ను కలిసి వివిధ అభి వృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి మాట్లాడుతూ, మురుగు నీటి సమస్య పరిష్కారానికి ఆర్ సీసీ పైప్ లైన్ వేసినందు వల్ల దీన్‌దయాళ్ నగర్ ప్రధాన రహదారి చాలా గుంటలు పడి అధ్వాన్నంగా మారిం దని స్థానికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. ఇక్కడ కొత్త సీసీ రోడ్ నిర్మించాలని



కోరారు. వినాయక్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖాన బిల్డింగ్ పూర్తి చేయటానికి, కాక తీయనగర్‌లోని గౌరీశంకర్ అపార్ట్‌మెంట్ నుండి దీన్‌దయాళ్‌నగర్ విగ్రహం వరకు ఫుట్‌పాత్ తొలగింపు, రోడ్డు పునరుద్ధరణ పనుల కోసం బడ్జెట్ శాంక్షన్ చేయాలన్నారు. కాగా, తన వినతికి, జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించారని ఆమె చెప్పారు. ఈ ప్రతిపాదనలపై తాను జోనల్ కమిషనర్‌తో మాట్లాడతానని ఆయన చెప్పా రని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరే టర్ కొత్తపల్లి మీనా రెడ్డి పాల్గొన్నారు.

# వంజరి ముత్యాలు మృతదేహానికి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు బండ కార్తీక చంద్రారెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర నాయకులు వంజరి ముత్యాలు వృద్ధాప్యం, అనారోగ్యంతో శనివారం లాలాపేటలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి తదితరులు లాలాపేటలోని వంజరి ముత్యాలు నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బండ చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వంజరి సంఘం వ్యవస్థాపక సభ్యులుగా, లాలపేటలో శివాలయ నిర్మాణంలో, బొడ్రాయి ఏర్పాటు వంటి ప్రతిష్టాత్మక మైన ఎన్నో కార్యక్రమాల్లో ముత్యాలు ముందుండి నడిపించారని పేర్కొన్నారు. ఎంతో అనుభవమున్న ముత్యాలు కోల్పోవడం లాలాపేట తార్నాక ప్రాంత వాసులకు తీరని లోటు అన్నారు. అనంతరం లాలాపేటలోని హిందూ స్మశాన వాటికలో జరిగిన ముత్యాలు అంత్యక్రియ కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోఠిలో కాల్పుల మోత ... ఆరు లక్షల అపహరణ





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కోఠిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఏటీఎం మిషన్ వద్ద శనివారం ఉదయం ఏడు గంటలకు కాల్పుల కలకలం జరిగింది. నాంపల్లి కి చెందిన వస్త్ర వ్యాపారి రషీద్ ఆరు లక్షలు ఏటీఎం మిషన్ లో డిపాజిట్ చేసేందుకు బైక్ పై వచ్చాడు. అతనినే ఫాలో అవుతూ వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు రషీద్ పై తుపాకీతో కాల్పులు జరిపారు. ఒకతూట రషీద్ కాలు లోకి దూసుకుపోవడంతో నొప్పి భరించలేక కింద పడిపోయాడు. వెంటనే ఇద్దరు దుండగులు డబ్బు సంచి, బైకును తీసుకొని అక్కడ నుంచి పరారయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ నరసింహ, సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిసరాలను అప్రమత్తం చేశారు. ఇదే సమయంలో అక్కడికి చేరిన డిసిపి శిల్పవల్లి ఘటన జరిగిన విధానాన్ని పరిశీలించి, ఏసిపి మట్టయ్య తో కలిసి యాక్షన్ లోకి దిగారు. క్లూస్ టీం, టాస్క్‌ఫోర్స్ , సిసిఎస్ టీమ్ లతో నిందితుల జాడను కనిపెట్టేందుకు చర్యలను ప్రారంభించారు. గాయపడిన బాధితున్ని మలక్పేట యశోద హాస్పిటల్ తరలించి చికిత్సను అందిస్తున్నారు. ప్రాణానికి ప్రమాదం ఏమీ లేదని డాక్టర్లు ప్రకటించారు. క్లూస్ టీం సీసీ ఫుటేజ్ ను పరిశీలిస్తుండగా , దుండగులను గుర్తించేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుల పట్టివేతలో సీసీ ఫూటేజీలదే ప్రధాన పాత్రగా తెలుస్తుంది.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : రాజస్థానీ విశ్వకర్మ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ 290 డివిజన్, జె.కే.నగర్, కుత్బుల్లాపూర్‌లో విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం నేమిచంద్ జీ, సియారాం జీ, దేవకరణ్ జీ, తేజరాజ్ జీ, నారాయణ్ జీ, సాగర్ జీ, సి.ఎల్. శర్మ జీలు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లా రెడ్డి, అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, హనుమాన్ జీ హాజరై విశ్వకర్మ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిల్పకళ, కార్మిక నైపుణ్యాలు, కృషికి ప్రతీక అయిన విశ్వకర్మ దేవుని ఆశీస్సులు సమాజమంతటికీ కలగాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధి, ఐక్యతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్వు మరమ్మతుతో ఆగిన సరఫరా.. వెంటనే పునరుద్ధరించిన అధికారులు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): కుకట్‌పల్లి పరిధిలో ప్రధాన తాగునీటి పైప్‌లైన్ మెట్రో పిల్లర్ నెం. 828 వద్ద వాల్వ్ షట్టర్ అకస్మాత్తుగా విరిగిపోవడంతో రోడ్డుపై నీరు ఉప్పొంగి ప్రవహించి, వాహనాల రాకపోకల్లో ఆటంకం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసుల నుండి సమాచారం అందగానే, జలమండలి స్థానిక సీజీఎం, జీఎం, డీజీఎంలతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరి పరిస్థితి సమీక్షించారు. జలమండలి ట్రాన్స్‌మిషన్ విభాగం, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తూ తక్షణమే నీటి సరఫరాను నిలిపివేసి, మరమ్మతులు చేపట్టారు. అనంతరం నీటి సరఫరాను సాధారణ స్థితికి పునరుద్ధరించారు. ఈ ఘటన కారణంగా ఓడఎం డివిజన్--9 పరిధిలోని కుకట్‌పల్లి, బాలాజీ నగర్ మరియు భాగ్యానగర్ ప్రాంతాల్లో ఉన్న సుమారు 3000 కనెక్షన్లకు తాత్కాలికంగా నీటి సరఫరా ఆలస్యం జరిగింది. ప్రస్తుతం నీటి సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరింది.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో విశ్వకర్మలది ప్రధాన పాత్ర

- జనాభా నిష్పత్తి ప్రకారం విశ్వకర్మలకు నిధులు, నియామకాలు కెటాయించాలి
- తెలంగాణ జాగృతి జన గణన చర్చ కార్యక్రమంలో సంకోజు లింగాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగిన జాతీయ జన గణన, కుల గణన సమగ్ర చర్చ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆదేశాల మేరకు తాము జన గణన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నట్లు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి తెలిపారు. విశ్వకర్మలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా రావాల్సిన నిధులు, నియామకాలు కెటాయించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో విశ్వకర్మల ది ప్రధాన పాత్ర అని, అలాంటి విశ్వకర్మలకు నిధులు,, నియామకాల కెటాయింపులో అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పరితపించిన మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీ కాంతాచారి లాంటి మహానుభావుల త్యాగఫలాలు తెలంగాణ సాధనకు కారణమని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బిసిలను మోసం చేసిందన్నారు. బిసిలకు వారి వారి కులాల నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్లు కెటాయించాలని, విశ్వకర్మలకు కార్పోరేషన్ ప్రకటించాలని, 50 సంవత్సరాలు దాటిన 5 వేల రూపాయల పెన్షన్ ఇప్పించాలని, వృత్తిని ఉపాధిని కోల్పోయిన విశ్వకర్మలను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, మహిళా కార్యదర్శి బోనాల ఇందిర, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఏబీసీ స్పేసరీ ఘన ప్రారంభం



హైదరాబాద్: సంపూర్ణ గృహ ఉత్పాదనల కోసం ప్రీమియం గమ్యస్థానంగా ఏబీసీ స్పేసరీ శంషాబాద్‌లో ప్రారంభమైంది. 75,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ స్టోర్, ప్రపంచ స్థాయి డిజైన్, నాణ్యత, వినూత్నతలను ఒకే చోట అందిస్తూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్, జీవనశైలి రంగాల్లో కీలక మైలురాయిగా నిలిచింది. జాక్వార్ గ్రూప్ డైరెక్టర్ శ్రీ రాజేష్ మెహ్రా సహా ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఏబీసీ గ్రూప్ ఇంటర్నేషనల్, పటేల్ మార్కెటింగ్ గ్రూప్, శుభ గృహ గ్రూప్ భాగస్వామ్యంతో ఏర్పడిన ఏబీసీ స్పేసరీ, టైల్స్ నుంచి స్మార్ట్ హోమ్ టెక్నాలజీ వరకు ఎండ్-టు-ఎండ్ హోమ్ సొల్యూషన్లను అందిస్తుంది. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా, ఇంటి యజమానులు, ఆర్కిటెక్ట్‌లు, డెవలపర్లకు వన్-స్టాప్ డెస్టినేషన్‌గా నిలవడమే దీని లక్ష్యం.

# హైదరాబాద్‌కు చేరుకున్న విప్రో జీఈ హెల్త్‌కేర్ 'ఆరోగ్య యాత్ర'

హైదరాబాద్ : విప్రో జీఈ హెల్త్‌కేర్ తన బహుళ-నగర అవగాహన కార్యక్రమం 'ఆరోగ్య యాత్ర' మూడవ దశను తెలంగాణలో ప్రారంభించింది. జోగులాంబ గద్వాల్‌లో ప్రారంభమైన ఈ యాత్ర ఇప్పుడు హైదరాబాద్‌కు చేరుకుని, ఫ్రంట్‌లైన్ వైద్యులకు అధునాతన అల్ట్రాసౌండ్, రోగి సంరక్షణ సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పిస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా, వెనుకబడిన ప్రాంతాల్లో రోగనిర్ధారణ ఖచ్చితత్వం మరియు క్లినికల్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఐఆర్ఐఏ 2026 వార్షిక సదస్సు సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యాత్ర వాహనంలో, జీఈ హెల్త్‌కేర్ యొక్క తాజా మెడ్-టెక్ పరిష్కారాలపై వైద్యులకు ప్రత్యక్ష అనుభవం అందించబడుతోంది. ఇంటరాక్టివ్ డెమోలు, నిపుణుల చర్చల ద్వారా ఆధునిక ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలకు సమాన ప్రాప్యతను విస్తరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది.అనుప్ కుమార్, అల్ట్రాసౌండ్ బిజినెస్ హెడ్, విప్రో జీఈ హెల్త్‌కేర్, మాట్లాడుతూ"ఆరోగ్య యాత్ర ద్వారా అండర్-సర్వ్ ప్రాంతాల్లోని




వైద్యులకు అధునాతన ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలను చేరువ చేస్తున్నాము. ఇది సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది." అతుల్ చద్దా, బిజినెస్ హెడ్ -- పేషెంట్ కేర్ సొల్యూషన్స్, అన్నారు.ఖచ్చితంగా రోగ నిర్ధారణ కోసం అవసరమైన జ్ఞానం, సాంకేతికతను వైద్యులకు అందించడం ద్వారా ఆరోగ్య సమానత్వాన్ని బలోపేతం చేయడమే మా లక్ష్యం."

# ఇంచార్జ్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రం లో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో బీజేపీ ఎన్నికలు నిర్వహించనున్న 116 మున్సిపాలిటీలకు ఇంచార్జి నియమించింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో గల హుస్నాబాద్ కు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి కు బాధ్యతలు అప్పగించారు. ఈ రోజు ఆమె తన సహచర బీజేపీ నేరేడ్ మెట్, కార్యకర్తలు కటికేల సుధాకర్, నాయిని రాజిరెడ్డి, జరిపిటి అంజలి దేవి, శివపుర మల్లికార్జున, అల్లంశెట్టి నాగ రాజ్, మన్నె శ్రీనివాస్, మీనాక్షి గిరిధారి మొదలగు వారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసారు. వచ్చే 10 రోజులు వీరు బీజేపీ తరఫున ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించ నున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత కొన్ని నెలలుగా కార్పొరేట్ ఫండింగ్ తో, కేంద్ర నిధుల తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టిన అంశాలను ప్రజలకు ఈ 10 రోజుల్లో వివరిస్తామని ఈ సందర్భంగా గీతా మూర్తి తెలిపారు. పైగా ప్రజలు అందరూ కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీల ను నమ్మడం లేదని, బీజేపీ వైపు మొగ్గుతున్నారని ఆమె పేర్కొన్నారు:

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపుపై నిరసన




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ, టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్‌నగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 60 శాతం నిధులను సక్రమంగా విడుదల చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం భారం మోపేలా కుట్రలు చేస్తోందని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను అవమానించే దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది పేదలకు ఉపాధి లభిస్తున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎండి. ఫయాజ్ (లేబర్ సెల్ హైదర్‌నగర్ అధ్యక్షుడు), సాదా మహేష్, సాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ప్రభుత్వ అధికారికి ఘనంగా సన్మానం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా దీర్ఘకాలం నిజాయితీతో సేవలందించిన శ్రీ నాగాసాని పాండు ముదిరాజ్ గారు పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, సహచర ఉద్యోగులు పాల్గొని పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా పాండు ముదిరాజ్ గారు అందించిన సేవలను అధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు స్నేహపూర్వక స్వభావంతో అందరి మన్ననలను పొందారని ప్రశంసించారు. కార్యాలయ వాతావరణాన్ని సౌహార్దపూర్వకంగా ఉంచడంలో ఆయన పాత్ర విశేషమని పలువురు పేర్కొన్నారు. అలాగే వారి భావి జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాగాసాని కుటుంబ సభ్యులు, బంధువులు కూడా పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి "పద్మభూషణ్"

## సింధు హాస్పిటల్స్ ఘనంగా సత్కారం -- వైద్య రంగానికి గర్వకారణం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతదేశ ఆంకాలజీ రంగంలో దశాబ్దాలుగా సేవలందించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు కి భారత్ అత్యున్నత పౌర అవార్డు 'పద్మభూషణ్' లభించడంతో, సింధు హాస్పిటల్స్ శనివారం ఘనంగా సత్కరించింది. హాస్పిటల్ ఆవరణ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నోరిని, వైద్యులు, పరిశోధకులు, అనుభవజ్ఞులు ఘనంగా గౌరవించారు. భారతదేశంలో మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఆంకాలజీ రంగంలో ఆయన సాధించిన పురోగతిని గుర్తిస్తూ, ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి దక్కిన పద్మభూషణ్ పురస్కారం, మొత్తం వైద్య రంగానికి, భారతదేశంలోని డాక్టర్లందరికీ అరుదైన గౌరవం. ఆయనతో కలసి పనిచేయడం మా సంస్థకు గర్వకారణం. మాకు ఆయనతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధం ఎంతో విలువైనది అన్నారు. ,ఎచ్ఆర్డి బ్రాకీథెరపీ -- ప్రపంచంలోనే అత్యుత్తమ ఆవిష్కరణ : డాక్టర్ నోరి బ్రాకీథెరపీ ప్రక్రియకు ఆద్యులు. గర్భాశయ (సర్వికల్) కేన్సర్ మూత్రవిసర్జక వ్యవస్థ (యూరినరీ) కేన్సర్, ఛాతీ, తల-మెడ ప్రాంతాల కేన్సర్లు ఈ చికిత్స బాధితులకు అత్యంత ప్రభావవంతమైనది అని వైద్య నిపుణులు పేర్కొన్నారు. డాక్టర్ నోరి సందేశం "పేషెంట్లను కేవలం హాస్పిటల్ సిబ్బంది అని కాక, వారి రక్షకులుగా భావించి సేవలందించడం అవసరం. వారి విశ్వాసాన్ని నిలబెట్టడం,




శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాలతో సేవలందించడం ద్వారా మన సేవలకు సార్థకత వస్తుంది." హాస్పిటల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు కార్యక్రమంలో నర్సులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని, డాక్టర్ సూచనలను స్వీకరించారు.

# గంటల వ్యవధిలోనే న్యాయం - బాలానగర్ పోలీసుల చురుకుదనం

## సీసీటీవీ ఆధారాలతో పోయిన 3 తులాల బంగారు గొలుసు స్వాధీనం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారి తీస్తుందన్న భయాన్ని, పోలీసుల అప్రమత్తత నమ్మకంగా మార్చింది బాలానగర్ పోలీసులు. చింతల్ ప్రాంతానికి చెందిన ఓ మహిళకు పోయిన 3 తులాల బంగారు గొలుసును కేవలం గంటల వ్యవధిలోనే గుర్తించి, తిరిగి అప్పగించడం ద్వారా బాలానగర్ పోలీసులు మరోసారి తమ పనితీరును చాటుకున్నారు. 2026 జనవరి 30న చింతల్‌కు చెందిన మహిళ తన కుమారుడిని వైద్య పరీక్షల నిమిత్తం కూకట్‌పల్లిలోని ఓ డయాగ్నస్టిక్ సెంటర్‌కు తీసుకువచ్చారు. పరీక్షల సమయంలో కుమారుడు తన మెడలో ఉన్న 3 తులాల (30 గ్రాములు) బంగారు గొలుసును తీసి తల్లికి ఇచ్చాడు. పరీక్షలు పూర్తయ్యాక ఇంటికి వెళుతున్న క్రమంలో, ఐడిపిఎల్ ఫ్యాక్టరీ సమీపంలోని ఓ హోటల్ వద్ద భోజనం కోసం కారు దిగారు. భోజనం అనంతరం ప్రయాణం కొనసాగించిన కొద్దిసేపటికే బంగారు గొలుసు బ్యాగులోగానీ, కారులోగానీ లేకపోవడంతో మహిళ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్‌హెచ్‌ఓ టి. నరసింహ రాజు ఆదేశాల మేరకు బాలానగర్ క్రైమ్ టీమ్ రంగంలోకి దిగింది. బాధితురాలు భోజనం చేసిన హోటల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు నిశితంగా పరిశీలించారు. క్రమబద్ధమైన విచారణతో, సాంకేతిక ఆధారాల సహాయంతో గొలుసు పడిన విధానం, దానిని తీసుకున్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మూసాపేటకు చెందిన వ్యక్తి గొలుసును తీసుకున్నట్టు నిర్ధారించిన పోలీసులు, అతని వద్ద నుంచి 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 2026 జనవరి 31న ఆ బంగారు గొలుసును అధికారికంగా బాధితురాలికి అప్పగించారు. పోయిందని భావించిన విలువైన బంగారు గొలుసు అతి తక్కువ సమయంలోనే తిరిగి లభించడంతో బాధితురాలు బాలానగర్ క్రైమ్ టీమ్ సభ్యులను, ఎస్‌హెచ్‌ఓ నరసింహ రాజును హృదయపూర్వకంగా అభినందించారు. సీసీ కెమెరాల విస్తృత వినియోగం, పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన వల్లే నేరాల ఛేదన సాధ్యమవుతోందని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ టీం సభ్యుల శ్రీనివాస్, ఇఫ్తేకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ సీఐ పి.నరేష్ ఆధ్వర్యంలో

## చైనా మాంజాపై ప్రజలకు స్పెషల్ డ్రైవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పర్యావరణానికి, పక్షులకు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు ప్రాణసంకటంగా మారిన చైనా మాంజాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నిషేధిత మాంజా విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు శనివారం అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ సీఐ పి.నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తులసి వనం కాలనీ వాసులకు ఐలాపూర్ మైదానంలో నిర్వహించిన ఈ డ్రైవ్ లో సుమారు 200 మంది పాల్గొన్నారు. అనంతరం సీఐ నరేష్,పోలీస్ సిబ్బంది వాకర్ల తో కలిసి దారాలను తొలగించారు. అనంతరం సీఐ నరేష్ మాట్లాడుతూ చైనా మాంజ వాడకం చట్ట విరుద్ధమని, చైనా మాంజ కొన్నా,వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సైబరాబాద్‌లో నలుగురు పోలీస్ అధికారుల పదవీ విరమణ

పదవీ విరమణ పొందిన సిబ్బందికి సీపీ డాక్టర్ .రమేష్ ఆత్మీయ సన్మానం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగిన పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, లు ఘనంగా సత్కరించారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచే పోలీసు కుటుంబ సభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. పదవీ విరమణ చేసిన వారిలో.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇంచార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం పునర్నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ప్రాంతంలో ప్రజల గౌరవానికి ప్రతీకగా నిలిచిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం పాతదిగా మారడంతో, దానిన తొలగించి నూతనంగా పునర్నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విగ్రహ పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తమ స్వంత ఖర్చులతో దాదాపు 12 లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. పనుల నాణ్యత, విగ్రహం ఆకృతి, పరిసరాల అభివృద్ధిపై సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆమె సూచనలు చేశారు. అంబేడ్కర్ ఆశయాలు ప్రతిబింబించేలా విగ్రహం రూపకల్పన ఉంటుందని ప్రజలకు స్ఫూర్తినిచ్చే విధంగా పునర్నిర్మాణం ఉండేలా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తీర్చిదిద్దుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గరికపోగుల చంద్రశేఖర్, సభ్యులు సీతారాం, గడ్డం ప్రసాద్, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ కాగడాల ర్యాలీ

## గాంధీ పేరు తొలగింపుపై కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నామాలగుండు నుంచి సీతాఫలమండి మీదుగా చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ సచిన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి శ్రీ ఆదం సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను, విలువలను అవమానించడమే అని సచిన్ తన ప్రసంగంలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ.."గాంధీజీ పేరు తీసేస్తే పేదల జీవితం మారిపోతుందా? ఇది కేవలం పేరు కాదు.. పేదల హక్కు, ఉపాధికి హామీ, గాంధీ పేరు తొలగించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది." అని అన్నారు. అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. "మహాత్మా గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం. పేదల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదు. ప్రజల కోసం రోడ్ల మీదికి వచ్చి పోరాడుతుంది" అని స్పష్టం చేశారు. ర్యాలీ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు ఈ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ఈ కాగడాల ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కెపిహెచ్‌బి-వసంత్ నగర్-గోకుల్ ప్రాంతాల్లో స్పా సెంటర్లపై తీవ్ర ఆరోపణలు

- మసాజ్ ముసుగులో అక్రమ కార్యకలాపాలా? - స్థానికుల ఆందోళన
- ధనార్జనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు
- కఠిన చర్యలు అవసరం
- యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎక్కడ?





హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాలైన కెపిహెచ్బీ కాలనీ, వసంత్ నగర్, గోకుల్ ప్రాంతాల్లో స్పా, మసాజ్ సెంటర్ల పేరుతో అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఆధునిక పోకడలకు అలవాటుపడుతున్న యువతను లక్ష్యంగా చేసుకుని, మసాజ్ పేరుతో అనైతిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆకర్షణీయ ప్రకటనలతో వారిని ఆకర్షిస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అవసరమైన అనుమతులు లేకుండానే కొన్ని స్పా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని, మసాజ్ ముసుగులో నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలు సాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**వందల సంఖ్యలో స్పా సెంటర్లా ? ..** కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలో వందల సంఖ్యలో స్పా, మసాజ్ సెంటర్లు పనిచేస్తున్నాయన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కెపిహెచ్బీ కాలనీ, వసంత్ నగర్, గోకుల్ ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా గుట్టుచప్పుడు కాకుండా ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, సరైన నిఘా లేకపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. కెపిహెచ్బీ కాలనీలోని ప్రధాన రహదారుల వద్ద, అలాగే కొన్ని అపార్ట్‌మెంట్లలో కూడా స్పా సెంటర్లు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేసి ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, ఆ తరువాత నిర్వాహకులు మళ్లీ అదే తరహాలో కార్యకలాపాలు కొనసాగించడం పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకువస్తున్నారా ? ...** పెద్ద మొత్తంలో డబ్బు ఆశ చూపిస్తూ బయటి ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి, మసాజ్ పేరుతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. దీనివల్ల ఈ సెంటర్లకు ఆకర్షితులవుతున్న యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారని స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మీడియా వ్యక్తుల పాత్రపై ఆరోపణలు..** కేపీహెచ్‌బీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న కొన్ని స్పా సెంటర్ల వెనుక ఓ టీవీ జర్నలిస్టు సహకారం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులతో పరిచయాలున్నాయని చెప్పుకుంటూ, కొన్ని సెంటర్లకు రక్షణ కల్పిస్తూ నెలవారీగా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ అవసరమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

**యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎక్కడ? ...** స్పా సెంటర్ల పేరుతో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పాత్ర మచ్చుకైనా కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ సెంటర్లపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు అవసరం ....** యువత భవిష్యత్తును దెబ్బతీసేలా సాగుతున్న అక్రమ స్పా, మసాజ్ సెంటర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అనుమతులు లేని సెంటర్లను మూసివేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ దందా మరింత విస్తరిస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# కొండాపూర్, మజీద్‌బండలో చైనా మాంజా తొలగించిన గచ్చిబౌలి పోలీస్ అధికారులు








రాయదుర్గం,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల భద్రత దృష్ట్యా కొండాపూర్,మజీద్‌బండ ప్రాంతాల్లో ప్రమాదకరమైన చైనా మాంజా (చైనీస్ కైట్ స్ట్రింగ్) తొలగింపు కార్యక్రమాన్ని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కాలనీలు, ప్రధాన రహదారులు, చెట్లు, విద్యుత్ స్తంభాలు తదితర ప్రాంతాల్లో చిక్కుకున్న చైనా మాంజా ను పూర్తిగా తొలగించారు. చైనా మాంజా వలన పాదచారులు, వాహనదారులు, పిల్లలు, పక్షులు,జంతువులకు ప్రాణాపాయం కలగడంతో పాటు ఆస్తి నష్టం జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చైనా మాంజా వినియోగం, అమ్మకం మరియు నిల్వ చేయడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి ప్రమాదకరమైన దారాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని గచ్చిబౌలి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# “మెలోడీస్ ఆఫ్ లైఫ్” ఓ మంచి పుస్తకం

## పుస్తక సమీక్ష: పోణంగి బాల భాస్కర్




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ మధ్యనే “మెలోడీస్ ఆఫ్ లైఫ్” ఇంగ్లీష్ అనువాద పుస్తకం చదివాను. చదివాక దీని గురించి రెండు మాటలు మీ అందరితో పెంచుకోవాలని అనిపించింది. ముందుగా అసలు ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ ఎందుకు చదవాలో చెబుతాను. జీవితం మనం అనుకున్నట్లు జరగదు. దేవుడు తయారు చేసిన స్క్రిప్ట్ ప్రకారం నడుస్తుంది. లెక్చరర్ లేదా సైంటిస్ట్ కావలసిన కుర్రాడు ఒక నాటు పడవ వల్ల జర్నలిస్ట్ అయ్యాడు. పుట్టుక నుంచీ ఎన్నో కష్టాలు మరెన్నో నష్టాలు వచ్చినా స్థిర చిత్తంతో ముందుకు సాగుతూ అడుగు పెట్టిన ప్రతి రంగంలో అవార్డులు, రివార్డులు అందుకున్నాడు. సరదాగా సాగిన రచనలో పలు చోట్ల వ్యక్తిత్వ సూత్రాలున్నాయి. సామాన్యనిగా ఉంటూ అసమాన్య ప్రజ్ఞ చూపిన కుర్రాడు తాను వ్రాసిన ప్రతి అక్షరం లో బెజవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకున్నాడు. “ఇద్దరమ్మలు” అంటూ వ్రాసిన భాగం తప్పక చదివి తీరాలి. మన పల్లెలు 1950 నుంచి 1990 వరకు ఎలా ఉన్నాయో చెబుతూ, ఆ నాటి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలను స్పృశించిన తీరు నన్ను ఆకర్షించింది. 40 ఏళ్ల జర్నలిస్ట్ అనుభవం, సమాజాన్ని తనదైన కోణంలో చూసిన తీరు, రచనలో తనకంటూ ఏర్పరుచుకున్న శైలి , సహజత్వం, నిజాయితీ, అమాయకపు పోకడ ... వెరసి ఈ పుస్తకం చదువుతుంటే కొన్ని చోట్ల మనకు మనమే కనబడతాము. నేటి తరం పిల్లలకు ఐదారు దశాబ్దాల క్రిందటి జీవన స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చూపించారు రచయిత. ఈ కాలం తెలుగు వారి పిల్లలు చాలా మంది తెలుగు మాట్లాడుతున్నా చదవలేరు. అలాంటి వారి కోసమే ఎంతో శ్రమకోర్చి జీవనరాగాలు -1 పుస్తకాన్ని ఇంగ్లీష్ అనువాదంగా మెలోడీస్ ఆఫ్ లైఫ్ -1 పేరుతో తీసుకొచ్చారు. రచయిత. తెలుగు వారే కాదు, అన్ని ప్రాంతాల వారు చదవతగిన పుస్తకంగా అనువాద ప్రక్రియ సమయంలో శ్రద్ధ తీసుకున్నారు. ఈ పుస్తకం కొని చదవండి. సందర్భం ఏదైనా సరే ఈ పుస్తకాన్ని బహుమతి రూపంలో కానీ లేదా జ్ఞాపకంగా కాని పంచిపెట్ట వచ్చు . మంచి రచనలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వండి. చేతిలో పుస్తకం తీసుకుని చదవడం ఎలాంటిదంటే ఎక్కడో దూరాన ఉన్న మన పిల్లలు ఆన్ లైన్ లో చూడటం కంటే నేరుగా మన ఇంటికి రావడం లాంటిది. పుస్తకం కావలసిన వారు నేరుగా రచయితకు కాల్ చేయవచ్చు .రచయిత తుర్లపాటి నాగభూషణ రావు కాంటాక్ట్ నెంబర్ 9885292208 (వాట్సప్ మరియు గూగుల్ పే నెంబర్) అసలు ధర : రూ. 405, స్పెషల్ ఆఫర్ :రూ. 250, పోస్టల్ ఛార్జెస్ : లేవు. (ఫిబ్రవరి నెల వరకు మాత్రమే) పాఠకులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



# గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మేయర్‌కు వినతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఖాజాగూడ ప్రాంతంలోని చెత్త డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. డంపింగ్ యార్డును తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలంగా దుర్వాసన, కాలుష్యం, వివిధ ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఖాజాగూడ లో చెత్త డంపింగ్ యార్డును తొలగించి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మేయర్ ని కోరారు. దీనిపై స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమస్యలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుంటామని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శ్రీనిధి గ్లోబల్ స్కూల్ 'దశాబ్ది' వేడుకల్లో అక్షర విన్యాసం

## • విద్యార్థులకు 'జీవిత పాఠాలు' నేర్పాలి • కళానిధి 2026 ఘనంగా నిర్వహణ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖాజాగూడలోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ 10వ వార్షికోత్సవం "కళానిధి 2026" జూబ్లీహిల్స్ లోని సత్యసాయి నిగమాగమంలో అంగరంగ వైభవంగా జరిగింది. పాఠశాల 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర రావు మాట్లాడుతూ, విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లపాటి వెంకటేశ్వర రావు దీక్ష, అంకితభావం అద్భుతమని కొనియాడారు. "పిల్లలకు కేవలం ఇంగ్లీష్ అక్షరాల 'ఏబీసీడీ'లు మాత్రమే కాదు, జీవితానికి సంబంధించిన అసలైన పాఠాలు నేర్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఏ –బీ –సి –డి –ఈ సూత్రం: పిల్లల్లో పాజిటివ్ ఆటిట్యూడ్ , బాడీ లాంగ్వేజ్ , కాన్ఫిడెన్స్, డిసిప్లిన్ , ఎనర్జీ నింపాలని వివరించారు. పిల్లలను నిరంతరం పొగుడుతూ, ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు చేస్తారని, తల్లిదండ్రులు పిల్లల ముందు నెగిటివ్ గా మాట్లాడితే వారి ఆలోచనా దృక్పథం దెబ్బతింటుందని ఆయన హితవు పలికారు. పాఠశాల చైర్మన్ డా. నల్లపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, సమాజంలో నేడు ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ రాణిస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళా సాధికారత: ఒకప్పుడు ఆడపిల్లలను ఇంటికే పరిమితం చేసేవారని, కానీ నేడు ప్రతి తల్లి బయటకు వచ్చి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తోందని గుర్తుచేశారు. ఆర్థిక భాగస్వామ్యం: తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను కేవలం చదివించడమే కాకుండా, వారిని భవిష్యత్తులో 'ఫైనాన్షియల్ పార్ట్నర్స్' (ఆర్థికంగా నిలదొక్కుకునేలా) తీర్చిదిద్దాలని కోరారు. ఉన్నత చదువులు: ఆడపిల్లలు ఎంతవరకు చదువుతానంటే అంతవరకు వారిని ప్రోత్సహించి, ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. సాంస్కృతిక హంగామా: ఈ సందర్భంగా 32 రకాల నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. నర్సరీ చిన్నారుల ఇంగ్లీష్ మ్యూజిక్ నుండి పదవ తరగతి విద్యార్థుల 'సాంగ్స్ ఆఫ్ విషెస్' వరకు ప్రతి ప్రదర్శన ఆకట్టుకుంది. వెల్కమ్ డ్యాన్స్, ఫోక్ సాంగ్స్, పవన్ కళ్యాణ్ మరియు చిరంజీవి హిట్ సాంగ్స్, విలేజ్ థీమ్ మరియు ట్రెండింగ్ సాంగ్స్ వంటి ప్రదర్శనలకు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా డాన్స్ వేసి పిల్లలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, వైస్ ప్రెసిడెంట్/డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ నాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఐఐటి హైదరాబాద్‌లో ఎక్స్‌పోజర్ విజిట్

## విద్యలో ఉన్నత లక్ష్యాలకు బాటలు వేసిన జిహెచ్ఎంసి కార్యక్రమం






కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కూకట్ పల్లి జోన్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని పారిశుధ్య కార్మికుల పిల్లల కోసం ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో ఉన్న ఐఐటి హైదరాబాద్ (ఐఐటి హెచ్) క్యాంపస్‌కు తీసుకెళ్లారు. పారిశుధ్య కార్మికుల పిల్లలకు నాణ్యమైన, సుసంపన్నమైన విద్యా అనుభవాన్ని అందించడం, ఉన్నత విద్యపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 2008లో స్థాపించబడిన ఐఐటి హైదరాబాద్, జపాన్ సాంకేతిక సహకారంతో నిర్మితమైన అధునాతన, పర్యావరణ అనుకూల క్యాంపస్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. నివాస సదుపాయాలతో కూడిన ఈ రెసిడెన్షియల్ క్యాంపస్‌లో విద్యార్థులు, అధ్యాపకులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయి. క్యాంపస్‌లోని 3డి ప్రింటెడ్ భవనాలు, ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెంటర్, ఆధునిక ల్యాబ్స్, విశాలమైన లైబ్రరీ, క్రీడా సౌకర్యాలను ఐఐటి విద్యార్థులు చిన్నారులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. అలాగే ఇక్కడ అందుబాటులో ఉన్న బి.టెక్, ఎం.టెక్, ఎం.ఎస్సీ, పిహెచ్‌డీ వంటి కోర్సులు, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా అడ్మిషన్లు, క్యాంపస్ ఇంటర్న్‌షిప్‌లు మరియు ఇండస్ట్రీ ప్లేస్‌మెంట్ల గురించి అవగాహన కల్పించారు. "కష్టపడి చదివితే భారతదేశంలోని టాప్ ఇంజనీరింగ్ సంస్థలలో ఒకటైన ఐఐటి హైదరాబాద్‌లో చదవడం సాధ్యమే" అన్న సందేశాన్ని పిల్లలకు ఈ కార్యక్రమం ద్వారా బలంగా చాటినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. క్యాంపస్ అంతటా పర్యటిస్తూ వివిధ విభాగాలు, బిల్డింగ్‌లు, కోర్సుల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూసాపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమ ని కూకట్‌పల్లి జోన్ కుత్బుల్లాపూర్ జోన్‌లకు జోనల్ నోడల్ అధికారిణిగా నియమించారు. కార్యక్రమంలో సి.వోలు కె.మురళి, ఇందిర, కిషోర్ కుమార్, మధు, ప్రసాద్, పాపగౌడ్, కిషోర్, ఉస్మాన్, అలాగే ఎస్.ఎఫ్.ఏలు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ పోలీసులు విస్తృత చర్యలు : డీసీపీ సృజన కరణం






మాదాపూర్,మేజర్ న్యూస్ : మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 24.01.2026 నుండి 30.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు.ఆపరేషన్ స్మైల్ – శ×× లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 110 జె జె చట్టం కేసులు నమోదు చేసి 352 మంది పిల్లలను, అంటే 340 మంది బాలురను,12 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 138 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 42 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 47 పెట్టి కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 27 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడి ఈ డబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు.సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 5821 మంది ప్రజలకు అవగాహన కల్పించామని డీసీపీ సృజన కరణం తెలిపారు.అదేవిధంగా మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ ఫ్త్రవశ్రీజూశ్రీఱఅవ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యత ప్రజలకు వివరించామన్నారు.

## మైసిగండి ఆలయహుండీకి రూ. 11,03,556ల ఆదాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ : కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా తూర్పు విభాగ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్ హాజరై హుండీ లెక్కింపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గడిచిన 59 రోజులకుగాను భక్తుల నుండి అమ్మవారి హుండీకి 11లక్షల మూడువేల ఐదువందల యాబది ఆరు రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్, ఆలయ నిర్వాహకులు ఆర్.పి భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు మాధారం యాదగిరిగౌడ్, అర్చక ఉద్యోగులు బి. చంద్రయ్య, పాలకూర్ల కృష్ణ, జి. రాములు, శ్రీనివాసులు, పత్యనాయక్, హర్షవర్ధన్, వెంకటేష్, బీబిచారి, శ్రీను, అన్నపూర్ణ సేవా ట్రస్ట్, కెనరా బ్యాంకు, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని కలిసిన వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్ :తెలంగాన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్‌నాయక్ బుధవారం ప్రత్యేకంగా కలుసుకున్నారు. వికారబాద్‌లోని ఆయన నివాసంలో సర్పంచ్ రమేష్‌నాయక్ తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా స్పీక ర్ ఎంతో ఆప్యాయతను చూపించారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని, అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం స్పీకర్‌ను శాలువాలతో సత్కరించి గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు లింగం, గ్రామస్థులు సత్యం, రాజు, వీఏఓ సురేస్‌చారీ తదితరులు పాల్గొన్నారు.